

రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 14, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగ ఘనంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పిలుపు నిచ్చారు. శనివారం మేడ్చల్ జిల్లాలో జిల్లా సిపిఐ కౌన్సిల్ (కార్యవర్గ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ మాట్లాడుతూ 1925డిసెంబరు 26న సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని, సిపిఐకి 99ఏళ్లు నిండి 100సంవత్సరాల్లోకి అడుగుపెడుతుందని ఈ సందర్భంగ ఈ నెల 26న జిల్లాలోని మండలా లు, మున్సిపాల్టీలు, గ్రామాల్లో,వార్డులలో సిపిఐ జెండాలను పార్టీ నాయకులు ఆవిష్కరించాలని అన్నారు. జెండాలు ఆవిష్కరించి సభలు, సమావేశాలు నిర్వహించి పార్టీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పార్టీ చేసిన పోరాటాలు, త్యాగాలు, బలిదానాలను ప్రజలకు పార్టీ నాయకులు వివరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, ఉమామహేశ్, కార్యవర్గసభ్యులు లక్ష్మి, దశరథ, కృష్ణమూర్తి, ధర్మేంద్ర, పాల్గొన్నారు.

## ఇంధన పరిరక్షణకు సృజనాత్మక ఆలోచనలు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** శక్తి పొదుపు అవసరాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని ఫోర్‌పి ఎనర్జీస్ డీఈఈటీ వింగ్ డైరక్టర్ శివకుమార్‌బోగా, డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరక్టర్ పి.వంశీధర్‌రెడ్డిలు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సంస్కృతి కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఇంధన పొదుపు ప్రాముఖ్యను తెలియజేసి మళ్లీ వాడడం, తగ్గించడం, మరల ఉపయోగించడం పద్ధతులను పాటించేలా ప్రేరేపించడానికి ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చశారు. ఈకార్యక్రమానికి అతిథులుగా ఫోర్‌పి ఎనర్జీస్ డీఈఈటీ వింగ్ డైరక్టర్ శివకుమార్‌బోగా, డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరక్టర్ పి.వంశీధర్‌రెడ్డిలు హాజరై ప్రసంగించారు. శక్తి పొదుపు అవసరాన్ని, పునరుత్పాదక ఇంధన పరిజ్ఞానాలు, పరిష్కారాలు, పరిశ్రమల సహకారం, విద్యార్థుల పాత్ర, ఎనర్జీ మేనేజ్‌మెంట్, పరిష్కారాల ప్రాముఖ్యతను వారు తెలియజేశారు. ఈసందర్భంగా వారిని జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకీరాములు, ఈఈఈ విభాగాధిపతి కె.శ్రీధర్, కె.శివకేశవరెడ్డి, ఎల్‌డి విభాగాధిపతి అరుణ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కవ్వగూడలో జోరుగా అక్రమ నిర్మాణాలు

### పట్టించుకోని గ్రామ కార్యదర్శి

**శంషాబాద్, డిసెంబర్ 14. ప్రభాతవార్త** శంషాబాద్ మండల పరిధిలోని కవ్వగూడ గ్రామంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. 111 జీవో నిబం ధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకోవాల్సిన గ్రామపంచాయతీ, రెవిన్యూ, సిబ్బంది పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు ఇష్టానుసారంగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. గవ్వగూడ గ్రామం హిమాయత్ సాగర్ జలాశయానికి అతి సమీపంలో ఉండడంతో ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు. ఆయన ఇప్పటికీ కొందరు ప్రహరీ గోడలు. విల్లాలు యదేచ్చగా నిర్మిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమ



నిర్మాణాలను నిలిపివేయనిపక్షంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు డిపిఓకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు. జంట జలాశయాలు కలుషితం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం 111 జీ0 అమలు చేస్తున్నది. గ్రామపంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం కారణంగా ఈ జీవో ఉనికిని కోల్పోతున్నదని పేర్కొన్నారు. అధికారులు 111 జీవోను పకడ్బందీగా అమలు చేయని పక్షంలో హిమాయత్ సాగర్ జలాశయం మురికి కోపంగా మారే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కామన్ మెనూ బోర్డ్ ప్రారంభించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ మహేష్ దత్త్



కళాశాలలో పర్యటిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఉపాధ్యాయ బృందం, మండలాధికారులు

**యాచారం,డిసెంబర్ 14, ప్రభాతవార్త....** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ మెనూ బోర్డును సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల శంషాబాద్ యాచారంలో ప్రిన్సిపల్ సెక్రటరీ మహేష్ దత్త్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో ఉన్న చిత్ర కళాశాల ప్రదర్శనను, గణితము విజ్ఞానము, బాషా విభాగాలకు సంబంధించిన నమూనాలను, వంటగది భోజనశాల, విద్యార్థుల వసతి గృహములను, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సాహపక్తి భోజనం చేసి విద్యార్థుల క్రమశిక్షణను పరిశీలించారు, వారితో మాట్లాడి వారి స్థితిగతులను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు ఎల్ నరేందర్ కుమార్ అధ్యాపక బంధానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ జి శ్రీనివాస్, యాచారం తాసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, పేరెంట్ కమిటీ చైర్మన్ సుధాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ నాయక్, సీనియర్ ఫ్యాకల్టీ కుకుంట్ల యాదయ్య, ఉపాధ్యాయులు సి నరేందర్, పి నాగేశ్వరరావు, కె పాండు నాయక్ ,ఆర్ మధుకర్ నాయక్ ,వి వాసవి ,పి మాధవి, విద్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఇంటెలిజెన్స్ ఎస్పీ శ్రీధర్



విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న ఇంటలిజెన్స్ ఎస్పీ శ్రీధర్

**మేడ్చల్, డిసెంబర్ 14. ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి నాణ్యమైన విద్యను భోదించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో నూతన విదానాన్ని తీసుకువచ్చిందని ఇంటలిజెన్స్ ఎస్పీ శ్రీధర్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి కిష్టాపూర్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డైట్ మెనూను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువులో ముందుండాలనె ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు తీసుకొచ్చిందని అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో యూనిఫాం మెనూను ప్రవేశపెట్టిందని తెలిపారు. అదే విధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆహర పదార్థాల నిలువ, వాటిని ఉపయోగించే విదానంపై ప్రత్యేక శిక్షణ అందించనున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలోని గురుకుల, సంక్షేమ పాఠశాలల్లో నూతన మెను డైట్ ప్రకారం 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మొటెక్ చార్జీలు పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పాఠశాలల్లో ఇక నుండి ఒకే రకమైన మెనూ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదుకోవాలని, మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు, కార్యక్రమ అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### మార్కెట్ కమిటీలో సమస్యల పరిష్కారానికి కృషి
### ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్



ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చిత్రంలో రోడ్ల భవనాల శాఖ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం కమిటీ నూతన పాలకవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఇబ్రహీం పట్నం మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ సెక్రెటరి సంతోష్ కుమార్ నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు.ముందుగా చైర్మన్ గురునాథ్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయగా, వైస్ చైర్మన్‌గా మాంకాల కరుణాకర్, డైరక్టర్లు ప్రమాణ స్వీకరాం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టియూఎఫ్‌ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహ్మా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మార్కెట్ కమిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలతోపాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలక వర్గం సభ్యులకు దక్కిందని, బాధ్యతగా పని చేయాలని సూచించారు.తెలంగాణ అభివృద్ధిలో దూసుకపోతుందన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షలు రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. రుణమాఫిలో కొన్ని టెక్నికల్ సమస్యలతో కొంతమందికి ఇంకా రుణమాఫి కాలేదని వచ్చే నెల రోజుల్లో పూర్తి స్థాయిలో రుణమాఫి జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో గడ్డన్నారం ఏయంసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజి జెడ్పిటిసి మహిపాల్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు తదితరులున్నారు.

## విద్యార్థుల అభివృద్ధి కోసమే నూతన డైట్ మెనూ



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న సీనియర్ ఐఏఎస్ నవీన్ మిట్టల్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో పౌష్టిక ఆహారలోపం కలగకుండ ఉండడానికే ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచి ఈ నూతన డైట్ మెనూని తీసుకవచ్చిందన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన గురుకులబడి – అమ్మఒడి కార్యక్రమంలో బాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని చర్లపటేల్ గూడలోని మహాత్మగాంధీ జ్యోతీబాపూలే తెలంగాణ వెనబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం రెవెన్యూ శాఖ ప్రెన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్ ఐఎఎస్ విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అదేవిదంగా నల్లకంచేలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డైరర్ జనరల్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శశాంక గోయల్ ఐఏఎస్, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తట్టికాన రోడ్డులోని ఎస్టి బాలుర గురుకుల విద్యాలయంలో మల్టిజోన్ ఐజి సత్యనారాయణ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అధికారులు ఆయా పాఠశాలలు కలియ తిరిగి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆయా గురుకులాల్లోని విద్యార్థివిద్యార్థినీలు పరెడ్ చేసుకుంటూ అధికారులను ఆహ్వానించారు. అనంతరం సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జిలు, డైట్ మోను, కాస్మోటిక్ చార్జిలను ప్రారంభించారు. ఉపాధ్యాయులకు డ్రైట్ ప్లాన్, స్టోరేజ్ ప్లాన్ కోసం రూపోందించిన ప్రత్యేక ప్రణాళికను అందించారు. ఈ సందర్భంగా సిపియర్ ఐఏస్, ఐపిఏస్ అధికారులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాల తరువాత డైట్ చార్జిలు, పదహారు సంవత్సరాల తరువాత కాస్మొటిక్ చార్జిలు పెంచారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు కలిసి విద్యార్థులకు పోష్ఠకాహారం లోపం ఉండకూడదని ఈ నూతన డైట్ మెనూను రూపోందిచినట్లు చెప్పారు. విద్యార్థిణీవిద్యార్థులు భాగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచించారు.

# పగడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

### కలెక్టర్ ప్రతీక్‌జైన్ : సోమవారం ప్రజావాణి రద్దు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, అధికారులు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షలు పగడ్బంధీగా జరిగేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణపై శనివారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్ అధికారులకు, రూట్ అధికారులకు, ఇన్విజిలేటర్లకు కలెక్టర్ జూమ్ ద్వారా పలు ఆదేశాలు జారీ చేశారు. 15,16వ తేదీల్లో జరిగే పరీక్షల కోసం జిల్లాలో 30 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వికారాబాద్ రీజినల్‌లో 19, తాండూరులో 11 కేంద్రాలలో 10,381 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని చెప్పారు. వికారాబాద్ మండలంలో 14, పూడూరులో ఒకటి, పరిగిలో 4, తాండూరు మండలంలో 11 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో మూడు పీడబ్ల్యూడీ (4401, 4402, 4404) సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఇన్విజిలేటర్లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పగడ్బంధీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలను సెంటర్లకు తీసుకువెళ్లేందుకు పోలీసు బం దోబస్తు, ఎస్కార్టు పక్కా ఉండాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష వేళలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు. హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్‌లు అభ్యర్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓఎంఆర్ షీటులో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు పూర్తి చేయాలని తెలిపారు. ఎలక్ట్రాన్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. నిర్ణీత సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. అరగంట ముందే కేంద్రం గేట్లు మూసి వేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం గుర్తించిన ఒరిజినల్ ఐడీ కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాలని, పరీక్ష జరుగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగుతుందని వివరించారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అభ్యర్థులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, రీజినల్ కోఆర్డినేటర్లు నరేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు. గ్రూప్ పరీక్షల కారణంగా సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ తెలిపారు. వివిధ శాఖల అధికారులు పరీక్షల నిర్వహణ విధులలో ఉన్నందున ప్రజలు గమనించి కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### 40 శాతం డైట్‌చార్జీల పెంపు : కలెక్టర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ గౌతమ్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ (టిఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్)లో నిర్వహిస్తున్న సంబరాల కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ తో గౌరవ వందనం చేసి ఆహ్వానించగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించారు. వసతిగృహంలోని తరగతి గదులు, వంటశాల, కూరగాయలు, స్టోర్ గదులను ఆయన పరిశీలించి వివరాలను ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నాట్యప్రదర్శన అలరించింది. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వంపై నమ్మకంతో తమ పిల్లలను దశాబ్దాలుగా ఇక్కడ ఉంచి వారికి విద్య భద్రత కల్పిస్తారని భావించే తల్లిదండ్రులు ఇప్పటి నుంచి హైజిన్ పౌష్టికాహారం, యూనిఫామ్, షూస్, కాస్మెటిక్ చార్జీలను కూడా అందించడం జరుగుతుందని గ్రహించాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శద్ద వహించి దశాబ్దాలుగా మారకుండా ఉన్న మెస్ చార్జీలను 40 శాతానికి పెంచడంతో పాటు విద్యార్థులకు మెనూ చాట్‌లో నిర్ణయించిన ప్రకారం పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఫ్యాకల్టీకి సూచించారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారం అందించేందుకు వంట వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించడంతో పాటు హైజిన్ నిర్వహణ ఉలా చేయాలో నేర్పించడంతో పాటు ఆహారం రుచికరంగా ఎలా వండాలో కూడా నేర్పిస్తారని తెలిపారు. హాస్టల్‌లో చేరే విద్యార్థులకు మంచి చదువు భద్రతతో పాటు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు గ్రహించేలా ఫ్యాకల్టీ శ్రద్ధ వహించాలని సూచించారు. ఈసందర్భంగా కొత్తగ ఏర్పాటు చేసిన మెనూతో ప్రత్యేక భోజనం పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని వసతి గృహాల్లో ఒకే రకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత ్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, ఘట్‌కేసర్ తహశీల్దార్ డిఎస్,రజిని, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మైనార్టీ బాలికలతో కలిసి భోజనం చేస్తున్న స్పీకర్

## వసతి గృహాల్లో కామన్ డైట్ ప్లాన్ నాణ్యమైన ఆహారం అందిస్తాం

### సభాపతి గడ్డం ప్రసాద్ వెల్లడి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులందరికీ ఒకే విధమైన భోజన వసతులు అందజేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, పోషక విలువలు గల భోజన వసతులు కల్పిస్తామని చెప్పారు. శనివారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టారు. స్పీకర్ ప్రసాద్ వికారాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో డైట్ ప్లాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ స్టోర్ రూమ్‌ను సందర్శించి సన్నబియ్యం, ఆహార సరకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఫంక్తి భోజనం చేశారు. సీఎం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకో వాలని స్పీకర్ సూచించారు. 40 శాతం డైట్ ఛార్జీల పెంపు, రూ.200 కాస్మోటిక్ ఛార్జీల పెంచుతూ మెనూ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఈ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ చక్కటి విద్యను అభ్యసించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధివరోహించాలని ఆయన ఉద్భోధించారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇదే విధమైన డైట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని గడ్డం ప్రసాద్ అన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషలు మాట్లాడటం మైనార్టీ గురుకుల విద్యార్థులకే సాధ్యమని కితాబు ఇచ్చారు. జిల్లాలో ఏడు మైనార్టీ గురుకుల కాలేజీలలో విద్యార్థులు చదువుకుంటున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, ఆర్డీవో వాసుచంద్ర, ప్రిన్సిపాల్ మహబూబ్ ఫాతిమా, వైస్‌చైర్ పర్సన్ శంషాద్ బేగం, సీనియర్ నాయకులు కిషన్‌నాయక్, జే.రత్నారెడ్డి, హాఫీజ్, రామచంద్రారెడ్డి, చిగుర్లపల్లి రమేష్, సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

### హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్

**షాద్‌నగర్, డిసెంబరు 14 ప్రభా తవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కష్టపడి చదవి విజయా లను అందుకో వాలని హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్ విద్యా ర్థులకు సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్త యిన సం దర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమా ల్లో భాగంగా శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని నాగుల పల్లి రోడ్డులో గల తెలం గాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన పాఠశాల పరిస్థితిపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచుతూ నూతన డైట్ మెనూను ప్రారంభించిందని, అదేవి ధంగా గురుకులాల్లో చదివే విద్యార్థినీ, విద్యార్థుల కోసం కాస్మోటిక్స్ చార్జీల పెంపు కూడా చేపట్టిందని అన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థినీ, విద్యా ర్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ కె.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ అనూష, మున్సి పల్ కమిషనర్ చీమ వెంకన్న, కౌన్సిలర్ శ్రావణి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్, ఎంఈవో మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న గౌతమ్

## అప్పాయిపల్లి భూ బాధిత రైతులకు ఇళ్ల స్థలాలు

**కొడంగల్,డిసెంబర్ 14ప్రభాతవార్త** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి భూ బాధిత రైతులకు ఇళ్ళ స్దలాలను కేటాయించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు.అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 19లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ,వెటర్నరీ కళాశాల ఏర్పాటు కోసం తమభూములను స్వచ్ఛంధంగా ఇచ్చిన రైతులకు డీటీసీపీ లేఅవుట్‌లో ఒక ఎకరానికి 125 గజాల చోప్పున ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు వచ్చే వారం నుంచి చేయడం జరుగుతుందని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గురుకులాలను సందర్శించిన ఎమ్మెల్యే టిఆర్‌ఆర్

**పరిగి డిసెంబర్ 14 ప్రభాతవార్త :** పరిగి పట్టణంలోని గురుకుల హాస్టల్లను శనివారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ హాస్టల్ల గురుకులాలలో డైట్ కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచిన సందర్భంగా పరిగి మండలంలోని విద్యారణ్యపురి టీజీటిడబ్ల్యూఆర్ గురుకుల హాస్టల్ ను సందర్శించి వంట గదిని, వంట సరుకులను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని, సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో నాణ్యతమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపడతామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ హరిత, అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## నాగయ్య జీవితం నేటి తరం దళిత జాతికి స్ఫూర్తి కావాలి

**సైఫాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** దళితులపై జరిగిన అన్యాయాలను, అక్రమాలను ఎదరించి న్యాయం చేయడంలో పోరాట యోధుడు, అంబేద్కరిస్టు, దళిత నేత డా.కె.నాగయ్య జీవితం నేటి తరం దళిత జాతికి స్ఫూర్తి కావాలని పలువురు నాయకులు కొనియాడారు. చుండూరు, కారంచెడు, నీరుకొండ తోపాటు ఆనేక ఉద్యమాల్లో పాల్గొన్న నాగయ్య ప్రభుత్వాలను, అన్యాయాలను అక్రమాలను ఎదిరించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. శనివారం నాడిక్కడ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన డా.కె.నాగయ్య 10వ వర్ధంతి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాడారం వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దళిత నేతలు ఎస్.ఎల్లన , పి.వి.రత్నం, బాపనపల్లి ప్రమోద్‌కుమార్, దాసరి ప్రభు తదితరులు ప్రసంగించారు. నాగయ్య ఆనేక మంది ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కోసం పోరాడారని, నిరుద్యోగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ఉద్యమించారని, దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేవారు కాదని, ఆయన గొప్ప మానవతావాది అని వారు ప్రసంశించారు. అంతకు ముందు వారు నాగయ్య చిత్రపటానికి పూల మాలవేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమషాలు మౌనం పాటించారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



గోల్నాకలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి రామ్ నగర్ ( లంకలో) 29 లక్షల అంచన వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు అధికారులతో కలిసి స్థానిక బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని లంకను ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని అదేవిధంగా కాలనీవాసులు స్ట్రీట్ లైట్లు సమస్య, రోడ్లకి ఇరువైపుల చెట్లు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో పూర్తి చేయిస్తానని బస్తి వాసులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గౌడ్, సురేష్ గౌడ్, దేవేందర్, లింగం గౌడ్, బుచ్చిరెడ్డి, సంతోష్, ఉమా దేవి,తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రతినిధులు



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రతినిధులు

**చార్మినార్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను శనివారం హైదరాబాద్ పాతబస్తీకి చెందిన సెంట్రల్ ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ కిషన్ శర్మ,సెంట్రల్ జోన్ అధ్యక్షులు శశికాంత్ అగర్వాల్ ఆధ్వర్యంలో పలువురు పీస్ కమిటి ప్రతి నిధులు కలిశారు. హైదరాబాద్ నగరంలో గత ముప్పై సంవత్సరాలు నుంచి శాంతి భద్రతల పరిరక్షణ కోసం శాంతి కమిటి పోలీసుల తో కలిసి సేవలు అందిస్తున్నదని, పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి చేస్తున్న ప్రజా ప్రయోజనాలు గురించి వారు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ కిషన్ శర్మ,సెంట్రల్ జోన్ అధ్యక్షులు శశికాంత్ అగర్వాల్,సౌత్ వెస్ట్ జోన్ అధ్యక్షులు మహ్మద్ మోజ్మా అలీ,వెస్ జోన్ అధ్యక్షులు తేజో విజయ్ కుమార్,ఈస్ట్ జోన్ కమిటి అధ్యక్షులు నారాయణ రెడ్డి,సౌత్ జోన్ ప్రెశిడెంట్ ఖాజా మొయిజ్,నార్త్ జోన్ ప్రెశిడెంట్ ఆర్.ఉమేంద్ర కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని వివిధ ప్రాంతాలో అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించిన 18వ మహా పడి పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. బిజెపి నాయకులు,కార్యకర్తలు,అయ్యప్ప స్వామి భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గురు దత్త జయంతి



పూజలు చేసిన కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

**అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 14ప్రభాతవార్త:** గురు దత్త జయంతిన్ని పురస్కరించుకుని చారిత్రాత్మకమైన చిన్నబజార్‌లోని నర్సింహ్మ స్వామి దేవాలయంలో పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు సున్నం రాజ్‌మోహన్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్,కె.మల్లేష్, ఎస్‌వి నగర్ అధ్యక్షులు ఎంపి సదానంద్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి : సిఐ శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్ట ర్ ఎ.శ్రీనివాస్ అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు హెల్మెట్ లేకపో వడమే ఇందుకు కారణమని ఆయన స్పష్టం చేశారు. శనివారం బర్కత్‌పుర చౌరస్తా వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన పలువురు వాహనదారులకు సిబ్బంది తో కలిసి అవగాహన కల్పించారు. హెల్మె ట్ ధరించకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడికి కౌన్సిలింగ్ ఇచ్చి, హెల్మెట్ ధరించారు. అనంతరం ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడపటం వల్ల అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారని, మరికొందరు చనిపోతున్నారని అన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లా డుతూ వాహనం నడపరాదన్నారు. ద్విచక్ర వాహ నంపై ముగ్గురు వెళ్లరాదని, ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద, సిగ్నల్స్‌ల వద్ద నిబంధనలను అతిక్రమించరాదని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనం నడిపేవారిపై చట్టపరంగా జరిమానాలు విధించనున్నట్లు హెచ్చరించారు. సీటుబెల్టు ధరించి కారు నడపాలని సూచించారు. ఇప్పటి వరకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు తలపై హెల్మెట్ ఉన్నా లేకున్నా చూసి చూడనట్టుగా వ్యవహరించిన పోలీసులు ఇకపై కఠినంగా వ్యవ హరిస్తారని పేర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించకుండా పట్టు బడిన ప్రతి వాహనదారుడికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ ఏ ఎస్ఐ అనిల్‌గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది నారాయణరెడ్డి, సుబ్బా రెడ్డి, నగేష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.




వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, చిత్రంలో ఎఎస్ఐ అనిల్‌గౌడ్ తదితరులు

## తెలుగు కనిపించి,వినిపించి, పలికించాలి : సుద్దాల అశోక్‌తేజ



బహుమతులు పొందిన విజేతలతో అశోక్‌తేజ, దైవజ్ఞశర్మ, మాధవరావు, మస్తాన్, అంకయ్య తదితర అతిథులు

**నాంపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :** తెలుగు భాష ఎన్ని నదులుగా, రూపాలుగా, సముద్రాలుగా విస్తరించిందో చెప్పలేమని, తెలుగు కనిపించాలి, వినిపించాలి, పలికించాలి అని ఇది తెలుగే అని అనిపించాలన్నదే తాపత్రయమని ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. బొగ్గులకుంట, తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన మన సంస్కృతి సంస్థ తెలుగు, హిందీ ప్రతిభా పరీక్షల పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశోక్‌తేజ పాల్గొని ప్రసంగించారు. తమిళులకు తమిళభాషపై ఉన్నంత ప్రేమ తెలుగువాళ్లకు తెలుగుభాషపై లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని భాషలు నేర్చుకోకూడదని ఆంక్షలేవీ లేవని, అలాగని తెలుగు మాత్రమే నేర్చుకోవాలని కూడా లేదన్నారు. ఎన్ని భాషలు నేర్చుకున్నా తప్పులేదు గానీ మాతృభాష తెలుగును మరువరాదని స్పష్టం చేశారు. మనది తెలుగుజాతి అని, తెలుగుభాష చిరంజీవితా ఉండిపోవాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన తెలుగు, హిందీ ప్రతిభభా పరీక్షల విజేతలకు ఆయన నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి వారిని ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ప్రొఫెసర్ సివిఎల్.మాధవరావు, రూప్ కుమార్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ డా. షేక్‌మస్తాన్, సీనియర్ పాత్రికేయుడు అన్నమాచారి, డా. పైడి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళన, చెరువుల సంరక్షణకు మేధావుల మద్దతు

**-హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ వెల్లడి**

**హైదరాబాద్,డిసెంబరు 14,ప్రభాతవార్త:** మూసిని ప్రక్షాళన, చెరువులను సంరక్షించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మేధావుల నుంచి , పౌర సమాజం నుంచి మద్దతు లభించిందని హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ చెప్పారు.అయితే సంబంధిత భాగస్వాములందరి నుంచి, ముఖ్యంగా స్థానికంగా నివసించే ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలని, వాటి ఆధారంగా ప్రభుత్వం విధానాలు రూపొందించాలని, నిర్ణయాలు తీసుకోవాలని వారు వెల్లడించినట్టు తెలిపారు. ఈమేరకు శనివారం హైదరాబాదులోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో డెమోలిషన్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై హక్కుఇనిషియేటివ్ సమాలోచనల కార్యక్రమం నిర్వహించింది. ఇందులో సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు పర్యావరణవేత్తలు సహా వివిధ రంగాల రంగాల ప్రముఖులు పాల్గొని విలువైన సూచనలు చేశారు. ఈసూచనల ఆధారంగా హక్కు ఇనిషియేటివ్ మూసి ప్రక్షాళన, చెరువుల సంరక్షణపై తీర్మానాలను రూపొందించింది. త్వరలోనే ఈ తీర్మానాలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ వెల్లడించారు. ప్రజాభాగస్వామ్యంతోనే నిర్ణయాలు తీసుకోవాలన్నది, విధానాలు రూపొందించాలన్నది తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వ విధానమని కోట నీలిమ స్పష్టం చేశారు. అందుకే హక్కు ఇనిషియేటివ్ ప్రజా సమాలోచనల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఇటువంటి సమాలోచనల కార్యక్రమాల ద్వారా సమస్యలకు చక్కటి పరిష్కారాలను హక్కు ఇనిషియేటివ్ సాధించిందన్నారు. ముందు ముందు ఇటువంటి సమాలోచనలు కార్యక్రమాలను మరిన్ని నిర్వహించనున్నట్టు వెల్లడించారు. శనివారం నాటి సమాలోచనల కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ పద్మజ షా, కొడాలి శ్రీనివాస్, దుర్గాప్రసాద్, అశోక్ భాషిన్, పంకజ్ అగర్వాల్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ లుబ్నా సార్వత్, డాక్టర్ అనంత్ మరిగంటి, రుబీనా నఫీస్, సుజాత సూరేపల్లి, డాక్టర్ ప్రభు కుమార్,సయ్యద్ బిలాల్ , హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్లు రాహుల్ హేమ్నాని, అనూజ్ పార్థీ, సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ కు చెందిన నందనం కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కోట నీలిమ, లుబ్నా సార్వత్ తదితరులు

## ఉద్యోగులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్**

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడి చేయడం హేయమైన చర్యగా తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకరాల చంద్రశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొన్న లాగచర్ల ఘటన మరువక ముందే నిన్న అబ్దుల్లాపూర్మెట్ మండలం జాఫర్ గూడ చెరువు బఫర్ జోన్ లో ఓ మెడికల్ కాలేజీ యజమాని అక్రమ నిర్మాణం చేపట్టిందని ఇరిగేషన్, ఏ ఈ ఈ వంశిధర్,రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమ కట్టడానికి తొలగించారని ఈ సందర్భంగా కాలేజీకి చెందిన బౌన్సర్లు ఇరిగేషన్ ఏఈఈ వంశిధర్, రెవిన్యూ అధికారులపై దాడి చేయడం నీచమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటివి ఇలాగే కొనసాగితే విధులు చేయడం కూడా కష్టతరంగా ఉంటుందన్నారు. ఇలాంటి చర్యలను పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగ సంఘాలన్నీ ఏకధాటిగా ఈ సంఘటనను ఖండించాలని అవసరమైతే పెండౌన్ చేసి నిరసన తెలుపాలని కోరారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించనున్నట్లు చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.

## కళాత్మకంగా రాష్ట్రస్థాయి పద్యనాటక ప్రదర్శనలు

**నాంపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్యల సౌజన్యంతో శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 9రోజుల పాటు జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి పద్యనాటక పోటీల నవరాత్రుల్లో 3వరోజు శనివారం పాలమూరు కళావిపంచి, కూకట్‌పల్లి వారిచే పల్లెటి లక్ష్మీ కులశేఖర్ రచన, గుంపుల సుదర్శన్ దర్శకత్వంలో రూపొందిన మన్యంకొండ హనుమద్దాసు పద్యనాటక ప్రదర్శన; నర్సాపూర్ మెదక్‌కు చెందిన నాట్యగురువు కవిత, జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన నాట్యగురువు శ్రీవాణి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యప్రదర్శనలు; భగవద్గీత సత్సంగ్ చింతల్ పద్మానగర్ వారి భగవద్గీతా పారాయణము అద్భుతంగా ప్రదర్శింపబడ్డాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు బాపనపల్లి పరమేశ్వర్, ఎండి పి.హరిప్రసాద్, సలహాదారు శివ నారాయణ, వేముల లోకేష్, ఏటూరి హరినాథ్ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి



స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**సైఫాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులతో అన్ని రంగాలలో రాణించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఉస్మానియా యూనివర్సిటి డీన్, మేనేజ్‌మెంట్ అండ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు చెప్పారు. బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో శనివారం జరిగిన అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజీస్ స్నాతకోత్సవం-2024లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ స్నాతకోత్సవాన్ని అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజీస్ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పరిస్థితులకు అనుగుణంగా పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. టెక్ మహేంద్రా వైస్-ప్రెసిడెంట్ మల్లాడి నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తితో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడిస్ ఛైర్మన్ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాత్సవ, కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపల్ అప్పారావు, డా.అజ్మల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులకు అతిధులు డిగ్రీస్ అందజేశారు.

## పరేడ్‌మైదానం గేట్ నెం8 వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

**బేగంపేట డిశంబరు 14,ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్‌మైదానం గేట్ నెంబర్ 8వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఈ సంఘటనపై విధులలో ఉన్న పెట్రోకారు 2 పోలీసు ఏ.శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.బేగంపేట పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఈ నెల 13వ తేదీన బేగంపేట పోలీస్‌స్టేషన్ లో పెట్రోకారు 2లో కానిస్టేబుల్ ఏ.శ్రీకాంత్,హోంగార్డు ఈ.సురేష్‌లు విధులు నిర్వర్తిస్తున్నారు.ఉదయం గం 7.30నిల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు 45నుంచి 50సంవత్సరాలు ఉంటుంది.అతని ఒంటిపైన డార్క్ బ్లూకలర్ చొక్కా, గ్రేఫ్యాంట్,ధరించి ఉన్నాడని,మృతి చెందిన వ్యక్తిని పరిశీలిస్తే హిందువుగా ఉన్నాడని,సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ గేట్ నెంబరు 8వద్ద పడి ఉన్నాడని,వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారన్నారు.అతన్ని పరీక్షించగా మృతి చెందాడన్నారు.వెంటనే మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించామన్నారు.మృతుని ఆచూకి తెల్సిన వారు బేగంపేట పోలీసు స్టేషన్ లో గానీ డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్సై జె.నాగరాజు తెలియజేసారు.

## రాష్ట్ర మంత్రి వర్గంలో మైనార్టీలకు అవకాశం కల్పించాలి

**సైఫాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 శాతం ఉన్న మైనార్టిలకు మంత్రి వర్గంలో చోటు కల్పించకపోవడం అన్యాయమని తహ్రీక్ ముస్లిం షాబ్బాన్ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తాక్ మాలిక్ ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో మైనార్టిలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి అత్యధికంగా ఓట్లు వేయడం జరిగిందని కాని మంత్రి వర్గంలో అవకాశం కల్పించకపోవడం దారుణమన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైన మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణలో మైనార్టిలకు ప్రాధాన్యత కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో మైనార్టిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ళ పాలనలో రాష్ట్రంలో మత ఘర్షణలు జరగలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో ఆనేక చోట్ల మత ఘర్షణలు జరిగాయని, మత ఘర్షలను అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు చేసుకున్నది, కాని మైనార్టిలకు చేసింది ఏమిలేదన్నారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, అభివృద్ధి రంగాలలో, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో చేసింది ఏమిలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మైనార్టిలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అక్బర్ అక్తర్‌ఆలీ, గఫర్, ఖలీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మద్ ముస్తాక్ మాలిక్

## నిరుద్యోగ యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్న యువతీ యువకులు

**చిక్కడపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువత యువతీయువకులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ విష్ణుప్రియ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యా సంస్థల ఆవరణలో విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు కళాశాలల మానేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్లేసెమెంట్ డ్రైవ్ నివాహించారు. మార్కెట్ అనుగుణంగా విద్యార్థులు అవకాశాలను అందిపుచుకోవాలని అత్యంత ఆదరణ కలిగిన కార్పొరేట్ కంపెనీలాయనా అమెజాన్, కాగనిజాంట్ ఒరాకిల్ మరియు క్రాంప్ టన్ గేమ్స్ , మ్యాజిక్ బస్ జరిగిన ప్లేసెమెంటు మెగా ఈ వెంట్స్ లో పాల్గొన విద్యార్థులలో అన్ని రౌండ్స్ కంప్లీట్ చేసి సుమారు 60 మంది విద్యార్థులు షార్టలిస్ట్ చేశారు. ఈ సందర్భంగా విష్ణు ప్రియా మాట్లాడుతూ షార్టలిస్ట్ అయినా విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులకు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందజేసి వారికీ మంచి భవిష్యత్ బాటలు వేస్తూ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ స్టాఫ్, వివిధ కంపెనీలా ఆఫీసర్స్ విద్యార్థులు పాల్గొని విజయవంతంగా ముగించారు.

## గాంధీనగర్ డివిజన్‌లో ప్రజల వద్దకే కార్పొరేటర్



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త:** ప్రజల వద్దకే కార్పొరేటర్ కార్యక్రమంలో బాగంగా గాంధీ నగర్ డివిజన్‌లోని బాపు నగర్ బస్తీ వాసులతో శనివారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పర్యటించారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ తో కలిసి బస్తీలో పర్యటించారు. కలుషిత మంచి నీటి సరఫరా, లో ప్రెషర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇటీవల స్థానిక కార్పొరేటర్ చొరవతో స్థానికంగా చాలా ఎళ్ళుగా ఉన్న సీవరేజ్ పైప్ లైన్ తో సమస్య పరిష్కారం అయిందని.అందుకు ప్రత్యేక దృష్టి వహించి పనులు పూర్తి చేయించిన కార్పొరేటర్‌కు కృతజ్ఞత తెలిపారు. బాపునగర్‌లో సీవరేజ్ పనుల అనంతరం ఏర్పాటు చేసిన షాబాద్ బండల నిర్మాణంలో పలు చోట్ల రిపేర్లు వున్నాయని, కరెంట్ తీగల క్రమబద్ధీకరణ లో బంచ్ కేబుల్ ఏర్పాటు ప్రక్రియలో కొద్దిబాగం మిగిలివుందని, త్వరలో అన్ని పనులను పూర్తి చేసి, కలుషిత మంచి నీటి సరఫరా, లో ప్రేషర్ సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ బీజేపీ నేతలు దామోదర్, బస్తి వాసులు శ్రీను,హరీష్, నాగరాజు,శోభ, వసంత,కోటేశ్వరీ, బేబీ,విజయలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

## ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచింది : కమిషనర్



బండ్లగూడ కార్పొరేషన్‌లోని ఎస్సీ ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన ఆహారంను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో మంచి భోజనం, మంచి చదువును అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొవర తీసుకున్నారని వివరించారు. మెస్ చార్జీలను 40.శాతం, కాస్మోటిక్ చార్జీలను 200.శాతం పెంచారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉచ్చ స్థానానికి చేరుకోవాలని కమీషనర్ శరత్‌చంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఏఈఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

**- రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశేందర్ రావ్**

**నార్సింగి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘమని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశేందర్‌రావ్ పేర్కొన్నారు. శనివారం గండిపేట మండలంలోని వట్టినాగులపల్లి, కోకాపేట్, ఖానాపూర్, నార్సింగి ప్రభుత్వ పాఠశాలలను ఎంఇఓ విజయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని విద్యార్థులతో మాట్లాడి, పలు సబ్జెక్టులలోని ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. మరింత శ్రద్దగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాఫల్యత కోసం నిరంతరం కష్టపడాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో మరింత నాణ్యమైన విద్యను అందించేలా శ్రమించాలని తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలు మెరుగ్గా వచ్చేలా బోధన చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పతకంను పరిశీలించారు. అలాగే పలు సమస్యలు కూడా తెలుసుకొని వాటి పరిష్కారంకు కృషి చేస్తానని డిఇఓ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన మణికొండ బిఆర్ఎస్ కౌన్సిలర్లు



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్ల దృశ్యం

**నార్సింగి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు బుద్దోలు కావ్య శ్రీరాములు, శైలజ వినోద్‌ల తో పాటు మరికొంత మంది మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సమర్థవంతంగా అమలు చేస్తున్న ఉచిత కరెంటు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, ఋణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పతకాలు, అభివృదికి ఆకర్షితులైన ఇతర పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలోని పాత,కొత్త నాయకుల మధ్య సఖ్యతను పెంచి, కాంగ్రెస్ పార్టీకి రాజేంద్రనగర్‌ను కంచుకోటగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. క్రియాశీలకంగా పని చేస్తూ, పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసే వారికి ప్రత్యేక గుర్తింపును ఇస్తామని, పార్టీ పదవులు దక్కేలా చూస్తామని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నాయకులు ఏర్పుల కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



విద్యార్థులకు అందించే పౌష్టికారంపై కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌లు

**గన్‌ఫౌండ్రి,డిసెంబర్ 14ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్‌లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థీ, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన భాద్యత ఉందని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి. రాజాసింగ్ అన్నారు.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంతో పాటు పౌష్టికారాన్ని అందిస్తున్న కరపత్రాన్ని రిసాల అబ్దుల్లాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాస్టల్‌లో జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్,సాంఘీక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లో విద్యను అభ్యసించే విద్యార్థులకు రుచికరమైన.నాణ్యతోకూడిన ఆహారాన్ని అందించాలన్నారు.కార్యక్రమంలో గోపాల్,సాయిబాబా,మహ్మద్ ఉస్మాన్, కృష్ణ,రామకృష్ణ,కె.అనిల్,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో గంజాయి బ్యాచ్ వీరంగం..!

**ఉప్పల్, డిసెంబరు 14 ప్రభాతవార్త :** రామంతాపూర్ భగాయత్‌లోని లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. రాత్రి వేళ రోడ్లపై తిష్టవేసి గంజాయి తాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వ్యక్తులను ప్రశ్నించిన స్థానికులపై దాడికి పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ లక్ష్మి శ్రీకాంత్‌నగర్ కాలనీలో కొందరు వ్యక్తులు ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్నారని తెలిపారు. దీంతో తన ఆటోలో గంజాయి సేవిస్తున్న వ్యక్తులను ఆటో యజమాని బాల నరసింహా (55) అనే వ్యక్తి ప్రశ్నించగా వారి మధ్య గొడవ జరిగింది. ఇదే క్రమంలో బాల నరసింహా కొడుకు భరత్ (30)అక్కడికి చేరుకుని వారిని ప్రశ్నించగా అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. భరత్ ఇంట్లోకి చొరబడి దాడి చేశారని తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, అజయ్, ఇబ్రహీం అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రామంతాపూర్ భగాయత్‌లో గత కొద్ది రోజులుగా గంజాయి సేవిస్తున్న యువకులు స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భవిష్యత్తు కార్యచరణపై ప్రత్యేక సమావేశం

**అత్తాపూర్ డిసెంబరు14,ప్రభాతవార్త :** ప్యాకేజింగ్ రంగం భవిష్యత్తు ఎలా ఉండబోతోందన్న అంశంపై లోతుగా చర్చించేందుకు సీఐఐ తెలంగాణ ఆధ్వర్యంలో సీఐఐ తెలంగాణ ప్యాకాన్ 2024 నాలుగో ఎడిషన్ను విజయవంతంగా నిర్వహించారు.రెండు రోజుల పాటు హైదరాబాద్లో ఈ సదస్సు జరిగింది. ఇందులో సీఐఐ తెలంగాణ వైస్ ఛైర్మన్, రాచమల్లు ఫోర్జింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ఎస్ రెడ్డిలు ప్రసంగించారు.ప్యాకేజింగ్ రంగంలో తాజా పురోగతులు, భవిష్యత్తు ధోరణులపై దృష్టి సారించే ఒక కీలకమైన కార్యక్రమం. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ సవాళ్లకు పరిష్కారాలను చర్చించడానికి, అన్వేషించడానికి నిపుణులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఇది ఏకతాటిపైకి తెస్తుందని తెలిపారు.



అదనపు తరగతి గదిని ప్రారంభించిన మల్లారెడ్డి

## అదనపు తరగతి గది ప్రారంభం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ ప్రాథమిక పాఠశాలలో దాదాపు ఎనిమిదిన్నర లక్షల రూపాయల విరాళంతో నిర్మించిన అదనపు తరగతిని శనివారం ఎఫ్‌ఎస్‌సీఎస్ మాజీ వైస్ చైర్మన్ బోయపల్లి మల్లారెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. అన్నోజిగూడకు చెందిన బోయపల్లి నర్సమ్మ, సత్తిరెడ్డి గార్ల జ్ఞాపకార్థం ఎనిమిదిన్నర లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. పాఠశాల భవనానికి రంగులు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, ఎస్. రవీందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు దొండి బాయి. సొసైటీ మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, నల్లవెల్లి శేఖర్, సామల బుచ్చిరెడ్డి, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, రఘురాం రెడ్డి, పి. వెంకటస్వామి గౌడ్, కాసుల దానయ్య, కొంతం అంజిరెడ్డి, రమేశ్ ముదిరాజ్, కొంతం శంకర్ రెడ్డి, కేఎం. రెడ్డి, జితేందర్ నాయక్, రాదరాపు శ్రీశైలం, యంజల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్త జీవకోటికి మేలు జరగాలి

**అన్న ప్రసాద వితరణలో మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి**



అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేస్తున్న మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త** మండల కేంద్రమైన నందిగామలో శనివారం మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి తన నూతన స్వగృహంలోగురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అవతరించిన హరిహర పుత్రుడు అయ్యప్ప దీవెనలతో సమస్త జీవకోటికి మేలు జరగాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తి మార్గం ద్వార సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కుటుంబ సభ్యులు, సిడి తండ మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, బి.సుదర్శన్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, నెహ్రూ బాబు, సోమ్లా నాయక్, ఎక్కిరాల నర్సింలు, గురుస్వామి హరిజీవన్,అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనలో.. సబ్బండ వర్గాలకు న్యాయం

**నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ**



చంద్రయన్ గూడలో సర్వే నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ డిసెంబర్ 14 ప్రభాతవార్త** ప్రజాపాలనలో కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదం లేకుండా సబ్బండ వర్గాలకు న్యాయం అందించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు ముందుకు వేస్తున్నారని నందిగామ మాజీ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘంమాజీ అధ్యక్షుడు కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. శనివారం నందిగామ మండలం చంద్రాయన్ గూడలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ఇంటింటికి తిరిగి ఆరా తీశారు. పథకాలు అందని లబ్ధిదారుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సుధాకర్ రెడ్డి,బొమ్మగల నర్సింలు, తడకల జంగయ్య, గడ్డమీది యాదయ్య, వలిగే యాదయ్య,చంద్రారెడ్డి, వలిగే బిక్షపతి,గడ్డమీద మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



రాంపూర్ లో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

**తలకొండపల్లి డిసెంబర్ 14; ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో శనివారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లాల పవన్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి మండలంలోని పలువురు భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ప్రతి ఏటా నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి. ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు శ్యామ్ సుందర్ రెడ్డి, వరలక్ష్మి రాజేంద్రరెడ్డి ,శ్రీనివాస చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేడియాలజీతో ఆరోగ్యసంరక్షణ అంతరాలను తొలగిస్తుంది

గర్భాశయ ఫైబ్రాయిడ్లు ప్రపంచవ్యాప్తంగా మహిళలను ప్రభావితం చేస్తున్న ఒక అతిపెద్ద ఆరోగ్య సమస్య భారతదేశంలో 20 నుంచి 40 ఏళ్ల వయస్సుగల మహిళల్లో 37శాతం 40నుంచి 59 సంవత్సరాల వయస్సుగల మహిళల్లో 57 శాతం మంది ఈ పరిస్థితిలో బాధపడుతు న్నారు. సంప్రదాయకంగా గర్భాశయ శస్త్రచికిత్స వంటి శస్త్రచికిత్స దీనికి ప్రమాణిక చికిత్సగా ఉంది. అయితే చాలా మంది స్త్రీలు మచ్చలు రక్తం నష్టపోవడం సంతా నోత్పత్తిని కోల్పోవడం వల్ల కలిగే మానసిక క్షోభ గురించి ఆందో ళన చెందుతున్నారు. యుటెరైన్ ఫైబ్రాయిడ్ ఎంబోలైజే షన్ వంటి మినిమల్లీ ఇన్వాసివ్ ట్రీట్మెంట్లతో ఆదునిక విధానాలు ఇప్పుడు సురక్షితమైన మరింత ప్రభావవంతమైన ప్రత్యామ్నాయాలను అందిస్తుంది.



## ప్రజలందరు దైవారాధనలో మెలగాలి

**యాదాద్రి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**
**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**తలకొండపల్లి డిసెంబర్ 14; ప్రభాతవార్త:** మానవుడికి భక్తి మార్గంతోనే ముక్తి లభిస్తుందని ప్రజలందరూ దైవారాధనతో మెల గాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీవేద్రాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులు శుక్రవారం రాజశ్యామల యాగాన్ని నిర్వహించారు.తదుపరి శనివారం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించడంతో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సం



దర్భంగా వారు మాట్లాడుతూ వెల్జాల్ గుట్టపై వెలసిన శ్రీ నరసింహస్వామి దేవాలయం ఎంతో పురాతనమైనదని,ఇక్కడ మొ క్కిన వారికి కోరిన కోరికలు భగవంతుడు నెరవేరుస్తారని నమ్మకం ప్రజలపై ఉందని తెలిపారు. ఈ వ్రతం పూజా కార్యక్రమానికి మండల ప్రజలు పాల్గొనడం అభినం దనీయమని అన్నారు. అనంతరం సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్ దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్యానాయక్,జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజుబుర్ రహమాన్,ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సింగల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు అం బాజీ, వెంకటయ్య, విజయ్,రమేష్,బాలకుమార్, శ్రీశైలం, పండితులు, గ్రామస్థులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహాకు సన్మానం



**తలకొండపల్లి డిసెంబర్ 14; ప్రభాతవార్త:** ఈరోజు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ గార్లకు తలకొండపల్లి మండల కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన శుభ సందర్భంగా వారికి ఘనంగా సన్మానించిన ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి ౹ డైరెక్టర్ అంజయ్య గుప్తా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విష్ణు యూత్ కాంగ్రెస్ తాలూకా జర్నల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప పడిపూజకు రావాలంటూ ఆహ్వానం



**శంకర్‌పల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** మండలంలోని కొండకల్ గ్రామంలో ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన అయ్యప్ప మహా పడిపూజకు రావాలంటే మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామానికి చెందిన మన్నే నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానూరి కృష్ణ, రఘునందన్ రెడ్డి, పాండురంగారెడ్డి, నర్సింలు , కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓబీ పూర్తికి 14వ రోజు కౌన్సిలర్ల నిరాహారదీక్ష

**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన నిర్మాణం పూర్తి చేయాలని చేపట్టిన రిలేనిరాహారదీక్షలు శనివారంతో 14వ రోజుకు చేరాయి. ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలో శనివారం పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, చిలూ కూరి హేమలత, కోఆప్షన్ సభ్యురాలు పల్లె అరుణ, బొట్టు అరుణ, మాజీ వార్డుసభ్యురాలు దేవరకొండ పద్మ, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు పైళ్ల అండాలు, శ్రావణి, సరిత, విజయలు దీక్షలో కూర్చున్నారు. 2వ వార్డు కౌన్సిలరు కొమ్మగోని రమాదేవి విచ్చేసి దీక్ష చేస్తున్న తోటి కౌన్సిలర్లకు సంఘీభావం తెలిపారు. వంతెన నిర్మాణం పూర్తి చేసేవరకు నిరాహారదీక్షలు కొనసాగిస్తామని జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, జేఏసీ సభ్యులు దీక్షకు సంఘీభావం తెలిపారు.

## 300 మందికి యశోధ వైద్య పరీక్షలు



**ఘట్‌కేసర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో మలక్‌పేట్ యశోధ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సెయింట్‌పాల్స్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్‌కుమార్ రిబ్బన్ కత్తిరించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి వచ్చి శిబిరాన్ని సందర్శించి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా దాదాపు 300 మందికి వైద్యులు, సిబ్బంది ప్రజలకు నేత్ర, దంత, గుండె, స్త్రీ, పిల్లల, చర్మ, బీపీ, మధుమేహం వైద్య పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు ఎ.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, జి.విజయచంద్ర, యు.వరప్రసాద్, ప్రిన్సిపాల్ బి.సుశీల, వైద్యులతో పాటు నాయకులు ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, జిల్లాల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనత హృదయాలయ ఫౌండేషన్ ద్వారా ఉచిత సిపిఆర్ శిక్షణ

**శంషాబాద్, డిసెంబర్ 14. ప్రభాతవార్త** శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 18వ తేదీన సి పి ఆర్ అవగాహన మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి.సీనియర్ డెర్మటాలరిస్టు డాక్టర్ మేథిలి రెడ్డి తెలిపారు. గుండెపోటు మరణాల సంఖ్య ఇటీవల విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాన్ని సీనియర్ మాజీ ఐఏఎస్ ఆఫీసర్ డాక్టర్ జయప్రకాష్ నారాయణ ప్రారంభిస్తారని వారు తెలిపారు. శంషాబాద్ మండలంలోని పాఠశాలలు. కళాశాలలు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గుండెపోటు వచ్చిన లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రథమ చికిత్స చేసేందుకు వీలుగా సిపిఆర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ క్షణంలో ఎవరికి గుండెపోటు వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన ఉంటే కనీసం కొంతమంది నైనా కాపాడుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హనుమంత రెడ్డి. మేథిలి రెడ్డి కోరారు.

## హైటెన్షన్ విద్యుత్ ప్రణాళికతో రైతులకు ఇబ్బంది

**కడ్తాల్ డిసెంబర్ 14, ప్రభాత వార్త:** కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో 765 కేవీ విద్యుత్ హైటెన్షన్ పోల్ సర్వే లైన్ మార్చాలని మండల రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్ లో బాధిత రైతులు మరియు బీదర్ పవర్ ట్రాన్స్మిషన్ ప్రైవేట్ లిమిటెడ్ డిజిఎం సంతోష్ , ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రం సమీపంలోని సన్న చిన్న కారు రైతుల పొలాల మీదుగా బీదర్ పవర్ గ్రిడ్ ట్రాన్స్ మిషన్ లిమిటెడ్ అథారిటీ ద్వారా బళ్లారీ నుంచి మిర్యాన్ పెట్ వరకు హైటెన్షన్ లైన్ ఏర్పాటు క్రమంలో,అందులో భాగంగా పోల్స్ వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వేచేసి, లైన్ అలైన్మెంట్ మార్కింగ్ చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మండల కేంద్రం మీదుగా గతంలో నాలుగు భారీ పవర్ గ్రిడ్ హైటె న్షన్ లైన్లు ఏర్పాటు చేయడంతో ఇప్పటికే చాలా మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పుడు మరో లైన్ వేయడం వలన రైతుల కుటుంబాలు రోడ్డున పడతాయని వాపోయారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రానికి 5 కి.మీ దూరంలో అగ్రి కల్చర్ జోన్, ప్రభుత్వ భూములు ఉన్నాయని, వెంటనే హైటెన్షన్ పోల్ సర్వే అలైన్మెంటును మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ,జంగా రెడ్డి,గూడూరు మల్లికార్జున్ రెడ్డి,జనార్దన్,ఎలగమోని పాండు,అభిషేక్, క్యామ రాజేష్, బోసు రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):** బ్యాంకు ఖాతాదారులు, ప్రజలు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిజీవీబి రిజనల్ మెనేజర్ రవికిశోర్‌రెడ్డి అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వార అందిస్తున్న ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి, సురక్ష భీమా యోజన, పెన్షన్ యోజన భీమా పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పేరును 2025 జనవరి ఒటవ తేది నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పేరు మార్చుతున్నట్లు ఆయన వివరించారు. అందువల్లన ఈ నెల 28వ తేది నుంచి 31వ తేది వరకు బ్యాంకు సేవలు నిలిపి వేయనున్నట్లు ఆయన పెర్కోన్నారు. దీనికి ఖాతాదారులు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం గాలిగూడ గ్రామనికి చెందిన క్యాత్రమోని వెంకట్‌రాములు ప్రమాదవశాత్తు మృతి చెందాడు, ఇతను బ్యాంకులో రూ.1000 చెల్లించి ఇన్సురెన్సు చేసుకోవడం వల్లన అతని కుటుంబానికి రూ.20లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సినియర్ మెనేజర్ గోపాల్, మెనేజర్ సుధీర్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్యాషియర్ దినేష్, సురేష్, మహెశ్వర్‌రెడ్డి, గోపి, మాజి సర్పంచ్ యాదయ్య, గ్రామస్తులు మల్లెష్, ఈసరి యాదయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా అందుతుందని తహసీల్దారు జగదీశ్వర్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థుల కోసం 40శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచినట్లు ఆయన తెలిపారు. అలాగె విద్యార్థులకు అందిస్తున్న బోజనాన్ని మెను ప్రకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఏఓ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, మాజి సర్పంచ్‌లు గోపాల్, బాలరాజు, నాయకులు భాస్కర్, నీలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీంగ్ స్టేషన్‌లను సందర్శించిన ఎంపిడిఓ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల పోలీంగ్ స్టేషన్‌లను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ శనివారం సందర్శించారు. మండలంలోని తూంపల్లి, చేగిరెడ్డి ఘనాపూర్, చింతకుంటతాండా, ధర్మ్యాతాండ, పద్మారం, ఎల్కగూడ గ్రామాలలో ఆయన పర్యటించి పోలీంగ్ కేంద్రంలో సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడారు. అలాగె గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఉపాధి హామీ నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మహెష్, యాదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కామన్ డైట్‌లో ఆహారభద్రత పాటించాలి

**కడ్తాల్ డిసెంబర్ 14, ప్రభాత వార్త:** విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి, ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టడానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్ అన్నారు. శనివారం కడ్తాల్ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ కార్యక్రమంలో పాల్గొని అధ్యపకులకు పలు సూచనలు చేశారు.కామన్ డైట్ ద్వారా విద్యార్థులకు భోజన ఏర్పాటులో సమయపాలన పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, మండల వ్యవసాయ అధికారిని శ్రీలత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మాజీ ఎంపీటీసీలు గుడురు శ్రీనివాస్ రెడ్డి,చేగురి వెంకటేష్ నాయకులు బిక్యానాయక్, బిచ్యా నాయక్, మలె మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, గురిగళ్ళ రామచంద్రయ్య, హాస్టల్ వార్డెన్ రాములు, అధ్యాపకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి



ట్యాంకర్ ద్వారా తాగునీరు అందిస్తున్న దృశ్యం

**బొంరాస్‌పేట్, డిసెంబర్14, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ మండలం సూర్యానాయక్‌తాండలో తీవ్రతాగునీటి సమస్య ఏర్పాడిందని తాండప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యానాయక్‌తాండకు మీషన్ భగీరథ పథకం ద్వార త్రాగునీరు అందించేవారని కానీ గత మూడు రోజులుగా గురువారం నుండి శనివారం వరకు నీటిసరఫరా చేయడంలేదన్నారు.సమస్యను సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి వెంటనే త్రాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరారు.అందులోను గిరిజనుల పండుగలు కూడా ప్రారంభం అవుతాయని పండుగలకు త్రాగునీటి సమస్యలేకుండా చూడాలన్నారు.ట్రాక్టర్ ట్యాంకర్ ద్వార తాండ మొత్తం ఒక్కదానితో సరఫరా చేస్తుండగా దాని ద్వార తాండవాసుల అవసరాలకు త్రాగునీరు సరిపోవడంలేదని మహిళాలు,యువకులు వ్యవసాయ బోర్లనుండి త్రాగునీరు తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలిపారు.



## ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన మార్కెట్ చైర్మన్

**తలకొండపల్లి డిసెంబర్ 14; ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో పరిధిలో గల ఎస్సీ హాస్టల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కి మెస్ ఛార్జీలు పెంచిన సందర్భంగా హాస్టల్ పరిధిలో పరిసరాలను పరిశీలించిన మార్కెట్ చైర్మన్ గీత యాట నరసింహ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు, అంజయ్య గుప్తా, అజీమ్, నాయకులు డిగ్రీ కృష్ణ , విష్ణు గౌడ్, పోతుగంటి గణేష్, మీసేవ మల్లేష్, తుమ్మ నరసింహ, అవాంచ రాజు రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పడిపూజ



**కడ్తల్, డిసెంబర్ 14, ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి శివాలయంలో భీముడు,గండికోట శ్రీను అయ్యప్ప గురుస్వాముల ఆధ్వర్యంలో శనివారం శివాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు నిర్వహించిన మహా ఇరుముడి పూజకు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వాములకు అన్నప్రసాదం, కార్యక్రమం నిర్వహించారు. శబరిమలైకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములకు పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గురురు లక్ష్మి నరసింహ రెడ్డి, సాములు గోపి స్వామి, శేఖర్ స్వామి, కత్తి స్వాములు, నాయకులు రామచంద్రి, నరేందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, వరికుప్పల వెంకటేష్, మాదారం మహేష్ గౌడ్, సైదప్ప, కిరణ్ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త మెనూ ప్రారంభించిన అధికారులు



**కొందుర్గు డిసెంబర్ 14.ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో మండల విద్యాధికారి గాయత్రి దేవి, బిసి వసతి గృహములో మండల పంచాయతీ అధికారి లాలయ్య, ఎస్సి వసతి గృహములో తహసీల్దార్ రమేష్ కుమారులు నూతన మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మా ట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినా మెనూ తప్పక పాటించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యాక్రమములో మండల పరిషద్ అభివృద్ధి అధికా రి లక్షి అనురాధ, వార్డనులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు తదితరులు పాలుగొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



**బొంరాస్‌పేట్, డిసెంబర్14, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యాకమీషన్ సలహదారు వెంకట్‌రెడ్డికి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటకు చొరవతీసుకోవాలని బొంరాస్‌పేట్ మండల యూటీఎఫ్ అధ్యక్షులు గౌరారం గోపాల్,ఉపాధ్యాయులు తమ సమస్యలను వివరించడం జరిగిందని తెలిపారు. విద్యా,ఉపాధ్యాయ రంగంలోని సామాజిక సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి 6నెలలకు ఒక్కసారి డిఏలను ఇవ్వాలన్నారు.ఇప్పటివరకు 4డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని,ప్రతి 5సంవత్సరాలకు పిఆర్‌సిని అమలు చేయాలన్నారు.ఉపాధ్యాయుల జీపిఎఫ్,మెడికల్ తదితర బిల్లులను ప్రభుత్వంతో మాట్లాడి అమోదింపచేయాలని అన్నారు. ఉపాధ్యాయులు రాజశేఖర్,నరేందర్‌గౌడ్,శివరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్‌ప్లాన్ ప్రారంభించిన తహసీల్దార్



**బొంరాస్‌పేట్, డిసెంబర్14, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం బోట్లోనితాండ ఆశ్రమ పాఠశాలలో తహసీల్దార్ పద్మవతి, ప్రిన్సిపల్ విక్రమ్‌సింగ్ కామన్ డైట్‌ప్లాన్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో గురుకుల,ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 5నుండి 7వ తరగతికి 950 నుండి 1330 రూపాయాలు,8నుండి 10వ తరగతికి 1100 నుండి 1540రూపాయాలకు పెంచడం జరిగిందని డైట్‌చార్జీలు 30శాతం,కాస్మోటిక్ చార్జీలు 40శాతం పెంచిన సందర్భంగా ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తరపున ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యావాదములు తెలిపారు.ఆశ్రమ పాఠశాలలో వసతులు,తరగతి గదులు,వంటగది,త్రాగునీరును తహసీల్దార్ పరిశీలించి విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరిష,ఉపాధ్యాయబృందం,తదితరులు పాల్గొన్నారు.

### కోటక్ సెక్యూరిటీస్‌కోసం మార్కెట్ అవుట్‌లుక్ విడుదల

కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ 2025 కోసం తన మార్కెట్ ఔట్‌లుక్ నివేదికను విడుదల చేసింది. కోటక్ సెక్యూరిటీస్ రాబోయే సంవత్సరంలో పెట్టుబడిదారులు తెలుసుకోవాల్సిన ఈక్విటీ కమోడిటీలు కరెన్సీ ఔట్‌లుక్‌తోపాటు స్థూల ఆర్థిక దృక్పథాన్ని హైలెట్ చేస్తూ నివేదికను విడుదల చేసింది.

